ఈ సైమన్ ఋషులు మన దేశము వచ్చినప్పుడు వారిని దేశమంతయు బహిష్కరించి యుండెను. పాపము, వీరీ విషయము నొప్పుకొనినారు. కావున వారు కొలదిజనుల యభిప్రాయము విని వానిపై యభిప్రాయ మిచ్చిరియని జనులు నిందింతురోయని ముందుగానే తాము సైమను నివేదికను చూచినామని సమాధానము చెప్పినారు, అని సైమను నివేదిక మాకొరకై తయారైనదని భావింతుము అనివీరి సూచన. ఇంకొక యేకాక సైమన్ సప్తకమున ఇంగ్లీషు వారుతప్ప హైందవు లెవ్వరును లేనందున మమ్ము బహిష్కరించిరి, అని నివేదికలో నొప్పుకొనినారు. భారత జాతీయోద్యమమును గురించి సైమను పెద్దల యభిప్రాయము వినదగినది. కోట్లకొలది జనులలో జాతీయవాదుల సంఖ్య గణనీయమే కాదు. కోట్లకొలది ప్రజలకు రాజకీయములనగా నేమో తెలియదు. వారికి తమ యింటి పనులు తప్ప యితరములు తెలియవు. అట్టివారిలో జాతీయ వాదుల దేమి సాగును? అని సెలవిచ్చినారు కాని యిది పొరపాటు సైమన్ సప్తకము దేశమంతను తమ్ము బహిష్కరించెనని యొప్పుకొనినది. ఈ బహిష్కారణములచే నెవ్వరేర్పాటుచేసిరి? జాతీయవాదులు ఎందుకిది బహిష్కరింపబడెను? రాజకీయ కారణముచేతనే ఇది ప్రజలు తెలిసికొనియే దీనిని బహిష్కరించిరి.

హిందూస్థానములోని స్త్రీల విషయమై సైమను సంఘమువారు మేయో కన్యక చెప్పినదానికన్న నెక్కుడేమియు తెలుపలేదు. ఆ కన్యక యొక్క మదర్ ఇండియా అను గ్రంధముల వీరు బాగుగా చదివి యున్నారు అన్నమాటయే! బహుశః స్త్రీలకు వోటింగుహక్కులు విశేషముగా నిత్తురేమో! ఇంతకన్న నెక్కువ యేమిచేయ గలరు?

దేశీయ సంస్థానముల విషయములో వీరియభిప్రాయమున సంస్థానముల పరిపాలనకును బ్రిటిషు హిందూస్థాన శాసన సభలకును నేమియు సంబంధముండ నేరదు. ఈ రహస్యము బట్లరు కమిటితో తెలిసి పోయినది. అంతకన్న హెచ్చుగా వీరేమియు నేర్పాటు చేయరని తోచుచున్నది అనగా దేశీయ సంస్థానములు యథావిధిగానే యుండును. అందే మార్పులును జరుగవు అని యూహింప వచ్చును.

సైన్యమును గురించి సైమనువారి యభిప్రాయము విశదముగానే యున్నది బ్రిటిషు సైన్యము లేకుండిన ఆఫ్ఘన్ సరిహద్దు నుండి హిందూస్థానమునకు మోసము. మరియు దేశీయ సైన్యము తయారు చేయుట కష్టము ఏలననయా దేశములో జాతి కుల మత భేదములు హెచ్చు అంతేకాక కొన్ని ప్రాంతము లందు బలిష్ఠులు కొన్ని ప్రాంతముల వారు పిరికి పోతులు కావున దేశీయ సైన్యము నుంచుటతప్పు. కావున చేతనైనంత వరకు ఎల్లప్పటికిని బ్రిటిషు సైన్యమే యుండుట మంచిది, అని సైమన్ సంఘవారి యభిప్రాయ సారాంశము అనగా సైన్యశాఖపై శాసన సభలకే లాటి హక్కులును నొసగబడవుఅనిచెప్ప వచ్చును.

"రాజకీయ సంస్కారముల విషయములో నికముందు మరల యెప్పుడు యెంతవరకు హెచ్చుగా ప్రసాదింపబడునో ఆవిషయముల నిర్ణయించుట సరియైనపద్ధతి కాదు" అని నివేదికలో నున్నది. దీనిభావ మేమనగా "ఇప్పుడు కొంచెమాత్రము సంస్కారము లియ్యబడును. పూర్వము ౧౦ యేండ్లకుముందు మరల మీకు హెచ్చుగా ౧౦ యేండ్ల తర్వాత యిత్తుము" అని వాగ్దత్తము చేసియుండిరి. ఇప్పుడుమే మట్లు వాగ్దత్తము చేయము. అనగా మా బుద్ధిపుట్టినప్పుడంతయు మీకు కొంత కొంత హక్కులు యిచ్చుచుందుము అని యర్థ మిచ్చుచున్నది యీ వాక్యము

ఈ పది సంవత్సరములలో శాసన సభలలో ద్వంద్వప్రభుత్వము DIARCHY

ఎట్లు పని చేసిన దనగా శాసన సభ్యులు హాడావడిగా వర్తించి తమను శ్లాఘ్యులుగా తలచుకొన కుండుట దీని ఫలితము అని కమిషను వారు తెలిపినారు. బహుశః వీరి సిఫారసులో ద్వంద్వ ప్రభుత్వము నికముందు హాడావడి చేయువారలకు స్వరాజ్యవాదులేమియు నిబ్బందులు పెట్టకుండునట్లుగా కట్టుదిట్టము లేర్పాటుచేసి యుందురు.

"ప్రజలకు—అనగా—వోటర్లకు తమ వోటు యొక్క యుపయోగము తెలియదు" అని సంఘమువారి యభిప్రాయము. ఇది సరికాదు. ఓటు ఉపయోగము తెలిసినందులకే అసహాయోద్యమ కాలములో వేల స్థలములలో వోటర్లొక్కరును మితవాదులకు వోట్లివ్వలేదు. మరియు తర్వాతి ఎన్నికలలో స్వరాజ్య వాదులకే హెచ్చు వోట్లిచ్చిరి. కావున వారికి తమ వోట్ల నెవ్వరికిచ్చుట యుత్తమమో తెలియదు అను పై వాక్యమును నివేదికలో వ్రాయుటచేత వోట్ల అధికారము హెచ్చింపు దానికన్న హెచ్చుగా నుండదని తలచు చున్నాము.

"హిందూస్థానము యొక్క ముఖ్య జాడ్యము సాంఘికమును ఆర్థికమునునై యున్నది" అని సైమను సంఘముయొక్క అభిప్రాయము. కావున రాజకీయాందోళనము వలన లాభములేదు. మీలో సంఘలోపములను మొదట సవరించు కొనుడు" అని వీరి హితవు.

మొత్తముపై యీ నివేదిక సంపూర్ణముగా నిరుత్సాహకరమైనది. కేవలము మితవాదులయాట యటుండ నిండు. మితవాదు లందరును నైక్యకంఠముగా దీనిని మెచ్చకున్నారు. అయినను రెండు వారములవరకు యోపిక పట్టిన మా జ్యోతిషమెంతవరకు నిజమో తెలిసికొన గలుగుదుము.

మన దేశములో పల్లెలలోని జనులకు ఎండవాన ముచ్చటలును కరువుకాలము సంగతులును దప్ప యింకేమియు తెలియదట ధనికులకు పాశ్చాత్యభావములు కలవట ఇట్టివీరు ప్రాచీన సాంప్రదాయముల పట్టిపాకులాడు పల్లెటూరిని విడువజాలరట,

హిందూ మహమ్మదీయ సమస్యలను నివేదిక చాలచర్చించి యున్నది ఈభేదములు మతమువలనను ఆచారభేదములవలను రాజకీయాధికారాభిలాషల వలనను కలిగినవని నివేదిక తెలుపుచున్నది. మరియు మహమ్మదీయులు విశేష సంఖ్యాకులుగా నుండుచోట్లనే కాక కొలదిగానుండు స్థలములందును వారికి ప్రత్యేక హక్కులు కల్పించుట మంచిది అనికేటి తెల్లముగా నభిప్రాయ మిచ్చినారు. ఈయంశములో మాత్రము కమీషన్ వారు తమసిఫారసులో నుండబోవు నంశము నొకదానిని బాగుగా తెల్లడించి యున్నారు. మహమ్మదీయ సోదరులు దీనివలన తృప్తి చెందగలరని వీరియభిప్రాయమై యుండును. కావుననే జనాబాయి షౌకతలీ గారు తమయభిప్రాయమున నీనివేదిక మహమ్మదీయ హక్కులను తృప్తిగా చర్చించినదని సెలవిచ్చిరి.

హిందూ దేశ వార్తలు

కడప మండలము

మద్యనిషేధ కమిటీవారి ప్రచారము

శ్రీ కడప జిల్లా కాంగ్రెసు కమిటీ వైస్ ప్రెసిడెంటుగారగు వరకను శ్రీ సెక్రటరీగారి పంపిన ప్రచారకులతో బయలుదేరి జిల్లాలో జరుగు మహోత్సవములు జాతర్లను తిలకించుచు గంభీరోపన్యాసముల మూలమున గ్రామము వరకుల్లుటలో కూడ జీవితములను రూపుమాపుటకు సహా ప్రోత్సహించుట ప్రశంసనీయమై యున్నది. అయినను యీ కమిటీ ప్రచారకులతో బాటు అయా ప్రాంతముల మెంబర్లు తోడ్పడినచో మరింత మేలు కలుగునని చెప్పవలసియున్నది. కమలాపురము తాలూకాలో [పొట్లదుర్తి] గ్రామవాసులగు రైతులును కోడూరు గ్రామవాస్తవ్యులును తమతమ గ్రామములోని సారాయి అంగళ్లకు సవాల్ చేయ మానివేసియుండుట తెలిసికొనుయున్నది. ఈ యూర్లను మరింత ప్రోత్సహించి మ్యాజిక్ లైటు ప్రదర్శనములచే గ్రామములను సంపూర్ణముగ నిరసించినట్లు చేయుటకు కమిటీ తగు శ్రద్ధ వహించవలసియున్నది, ముద్దనూరు గ్రామమున జిన్నింగ్ ఫ్యాక్టరీ మేనేజర్లు శ్రీయుతులు సంకేసుల రంగారెడ్డి హులిక్కి రంగయ్య శ్రేష్టిగారి తమతమ ఫ్యాక్టరీలో యే కూలివాడయినను త్రాగినచో పనిని మానవలసినట్లు సహా హెచ్చరించి తగిన కట్టుదిట్టములు శాంతియుతముగా నెరవేర్ప తీర్మానించుట కళ్యాణదాయకమయినను ఏకగ్రామ సారాయి మకాండారులు విశేషోపన్యాసము నొసగు గ్రామ కమిటీ వారిని ఆక్షేపించుటకు మార్గములు వదయుటలో సహితము కమిటీవారు గమనిస్తూ వుండవలెను. ముద్దనూరులో డాక్టరు హెచ్ సుబ్బారావుగారు శ్రీ ఆదినారాయణ గుప్తగారు ప్రకటించినయమగు భక్తిచే కమిటీకి సేవ సేయుచుండుట ఎల్ల వస్త్ర గ్రామం వగైరాలు లెక్క నద్యోధ చేయుటయు కమిటీవారి దృష్టికి తేవలసిన విషయమయియున్నది. ప్రొద్దుటూరి తాలూకా కొత్త గూడూరు కొండలెన్ని గ్రామములలోను ముఖ్యముగా టపుకాలోను త్రాగుడు మిరిమీరి పోవుచుండుట కమిటీకే కాదు అందరి పిన్నపెద్దలగు గ్రామస్థులకు సహా వ్యసనకరమైయున్నది త్వరలో బాగు చేయుటకు ప్రముఖులు యత్నింతురని నమ్మెదము.

(ఒక ప్రచారకుడు)

బందరుల్లో గళ్ళ వైక్లిను

బందరులో గళ్ళ వైక్లిను ప్రయోగించిరి. అట్లు పోలీసు చిక్కబడినవారిలో డాక్టరు సుబ్బారాయ స్వరాజ్యం, పట్టాభి సీతారామయ్య మంగమ్మ గార్లు ముఖ్యులు.

శ్రీయుత జే. కే. బెనర్జీగారిని మరి ౯ గురిని అరెస్టుచేయుట

లక్నోలో సత్యాగ్రహమువారము రోజుల నుండి విరమింప బడెను. కాని కె వ తేదీనను శ్రీ కె. బెనర్జీగారి నాయకత్వము క్రింద అద్దరు వలంటీరులు గళ్ళ నుపిక్కెటింగుటకు బయలుదేరిరి. వారు కాంగ్రెసు కార్యాలయము నుండి బయలుదేరగానే వారిని అరెస్టు చేసిరి. కేసు రేపు సాయంత్రం విచారణ జరుగును. ముఖ్యస్థానము మరియొకటికూను గళ్ళ నుపిక్కెటింగుటకు బయలు దేరిరి. మే నెల ౨౨వ తేదీని ౨౫ ఆయములో మొదలుపెట్టి, అప్పటినుండి నేటి యంతవరకు ౩౦౦ మంది అరెస్టు చేయబడిరి.

ఆంధ్ర మండల సత్యాగ్రహము

బందరులో

ఈ సోమవారమునాడు బందరు పోలీసువారు కౌమూడివారుగారి బసకేగి స్పిన్నరు ఆసోషియేషన్ కార్యాలయమును సోదా చేసిరి. జిల్లా మాహరెండుడెంటు గారాసంఘోద్యోగులటు సోదామును ముగియునంతవరకు కదలవలదని ధవనము చుట్టూపోలీసు కాపలా నియమించిరి.

అమెరికా దిక్ దర్శనము, శందరా తెరమూల అను గ్రంథములు వశపరచుకొనబడెను.

భోజనశాలను నూరి శాస్త్రిగారి ఎసను సోదాచేసి "ఝండా బజాయెంగా" యను జాతీయ గీతా గ్రంథమును వశపరచుకొనిరి.

మరునాడు బందరు పోలీసువారు అంగలూరు గుళ్లపల్లి గ్రామములకేగి తాము వెనుక వచ్చిన వ్యక్తులు కనపడనందున గ్రామస్థుల యిండ్లయందు వారంటులేకయే సోదా చేయుదలచి ప్రతియింటికేగి యింటిలోనివారిని తక్షణము వెలుపలకు పొండనుటయు వారు కొంచమూలసింహనాదముల పింపించుచు గాంధి టోపీలను ఖద్దరు ధరించినవారిని దర్జపట్టివలను లోనుగావించి కనుపడిన బాటములను వశపరచుకొని యు. విరచిపోయిరి.

గాంధి దివసోత్సవము

ఒకమైలు పొడుగు ఊరేగింపు

బొంబాయిలో ౨౫వ తేదీ గాంధీ దివస మహోత్సవమున ప్రజలు ఒకమైలు పొడుగున నడచుచు ఊరేగింపు చేసిరి. ఇంతకుపూర్వము చేసిన యూరేగింపులలోవలెగాక యీసారి జనులందరును మౌనము వహించించి చప్పుడు చేయలేదు. పసుపురంగు ఖద్దరు చీరలను ధరించిన వారికులు లక్ష్యవంతుముగ నడుచుచుండిరి వారివెనుక పఠానులు, ముస్లిములు గుజరాతీ పర్శీలు సిక్కులు మరాఠీలు ఆ వెనుక బహుసంఖ్యాకులగు స్త్రీలును కలిసి నడుచుచుండిరి ఈ యుత్సవము కాంగ్రెసు భవనముదగ్గర బయలుదేరి బేండి బజారు మార్గముగా ప్రధాన వీధుల మీదుగా ఎస్ప్లనేడు మైదానము దగ్గరకు చేరెను. అచట నొక మహాసభ చేసిరి. ఈ యుత్సవములో ముందు ఒక మోటారు కారుమీద మహాత్ముని పెద్ద పటమును తీసికొని పోవుచుండిరి. ప్రజలలో వనితలు తక్లీల మీద నూలు వడకుచూనే యుండిరి.

బర్మాలోని ఇండియన్ ఛేంబర్ ఆఫ్ కామర్సువారి తీర్మానము

ఇటీవల రంగూనునందు జరిగిన అల్లరుల వలన యేర్పడిన పరిస్థితులను గురించి విచారించుటకై నెంబరుయొక్క కార్యనిర్వాహక సంఘమువారు సమావేశమై తీర్మానించిన దానిలోని ముఖ్యతీర్మానమీ క్రింద ప్రచురించుచున్నాము.

26_5_30 తేది సోమవారమునాడి దుర్మార్గులు హిందూ దేశీయులను కొట్టిరి. మీదను వారి బిడ్డలపైనను స్త్రీల మీదను పెద్దలుగా పడి బాధించి ఘోరముగా వధించుట వలన చేయి మందికి పైగా యుపడిరి. ౨౦౦ కంటె హెచ్చుమంది నరకయాతనలపాలై గాయపడిరి. సొంత ప్రభుత్వము సంరక్షించినందుకు హిందూ దేశీయులు వీరి సంరక్షణార్థము కల్పించుకొనని ప్రభుత్వమును నిరసించుచున్నారు.

ఒంగోలులో ౨౦ మంది స్త్రీ వలంటీరులు వెళ్ళిరి

వారిని అరెస్టు చేసితిమని చెప్పి పోలీసు వారు గుంటూరుకు తీసుకొని పోయి వదలి వేసిరి.

బందరులో శ్రీయుత కోడెటి గోపాల క్రిష్ణయ్యగారి కేసు విచారణ ౬ నెలలు కఠిన శిక్ష విధింపబడెను.

ఉన్నవ లక్ష్మీబాయమ్మ గారికి శిక్ష

ఒంగోలులో 9_6_30 శ్రీమతి ఉన్నవ లక్ష్మీబాయమ్మ గారి కేసు తీర్పు చెప్పబడునని తెలిసిన తోడనే గుంటూరునుండి బయలుదేరి బాపట్ల ఒంగోలు తాలూకాలలో సంచారమొనర్చుచున్న స్త్రీ వలంటీర్లు కరేవడి గ్రామమునుండి సాయంకాలము ౪ గంటల బండి కివ్వటికి రాగానే పోలీసు యధికారులు వారిని నేరుగా నెల్లూరు జిల్లాకు వెడలి పోవలసినదిగ కోరిరి. అందులకు స్త్రీ వలంటీర్లు సమ్మతించనక తాము యిచ్చటికే వచ్చితిమనియు వెనుకకు తిరిగిపోవ వలసుపడదనియు చెప్పి నిరాకరించుటచే పోలీసు యధికారులు సుమారు ౩౦ మంది స్త్రీ వలంటీర్లను స్టేషను ఫారమ్ పైననే అరెస్టుచేసితిమని చెప్పి వెలుపల సిద్ధముగ యుంచబడిన మోటారు బస్సులో నెక్కించుకొని యొచ్చటికో తీసికొని వెళ్ళిరి. రాత్రి గుంటూరునుండి వచ్చిన మనుష్యుల ద్వారా స్త్రీలనందరిని గుంటూరులో వదలి వేసినట్లు తెలియవచ్చినది.

సాయంకాలము ౮ు గంటలకు వంగోలు కోటమీదనున్న దేవాలయము వద్ద చాలం ఓ్ద సభ జరిగెను.

దక్షిణాఫ్రికా మహమ్మదీయులు మౌలానా షౌకతాలీ గారిని నిరసించుట

మీరు మహాత్మునకు ప్రతికూలురుగా నున్నంత కాల మిచటికి రావలదు

మీరు మహాత్మునకు కాంగ్రెసునకును గూడ ప్రతికూలురుగా నున్నారని తెలిసినది గాన మీరు మహాత్మునకు ప్రతికూలురుగా నుండునంత కాలమును యిచటికి రావలదు. మీరు మరల మహాత్మునితో చేరిన పిమ్మట మాకిచట సాగతము లభింపగలదు. అని దక్షిణాఫ్రికా మహమ్మదీయులు మౌలానా షౌకతలీగారికి తంతివార్త పంపిరని బొంబాయి క్రానికలు పత్రిక ప్రకటించెను.

మహమ్మదీయ స్త్రీలు ఘోషాను త్యజించి ప్రచారము ప్రారంభించుట

ఆలీహాసనుసాగారి భార్యయును సోదరియు మరి పెక్కుమంది స్త్రీలు వీధులవెంట తిరుగుట

సారగుంపులో 144 క్రింద ఆలీహాసనుసా గారిని అరెస్టు చేసి ఒక సంవత్సరము కఠినశిక్ష వేయుటచే అచట అతని భార్యయు నతని సోదరియును మరి పెక్కుమంది స్త్రీలును ఘోషాను వదలివేసి వీధులవెంట తిరిగి ప్రచారము చేయుచున్నారు.

౧౨ ఏండ్ల వయసుగల సిక్కు వలంటీరు ధైర్యసాహసములు

పెషావర్ సిక్కులు గురుఘాబాగులోను జయటోలోను సత్యాగ్రహము సలిపినప్పుడు కొట్టిన దెబ్బలతో పాల్చి మాదినచో పఠాలలో కొట్టిన దెబ్బలు లెక్క చేయుదగినవి కావు అని ఆదివారమునాడు ఇదలా సత్యాగ్రహమున పాల్గొనిన సర్దారు ప్రతాప సింగుగారు తెలిపిరి!

రఘువీరసింగు అను బాలుని పోలీసు సార్జంటు మెచ్చుకొనుట

రఘువీరసింగు అను ౧౨ ఏండ్ల వయసుగల సిక్కుబాలుడు యీ మధ్యనే బొంబాయి వచ్చెను. బొంబాయిలో సిక్కు దళములుగూడ విదేశీ సత్యాగ్రహమున పాల్గొనుచున్నవని తెలియగానె యితడుగూడ వలంటీరుగా చేరి పఠానులను చేరెను, అచట నీ బాలుడు ఉప్పు రాసులకడకు వెళ్లి వుప్పును తీయబోవుచుండగ ఒక సార్జంటు మూడు సార్లు లితనిని త్రోసివేసెను, గాని యీబాలుడు అటనుండి కదలలేదు. అంతట సార్జంటు యీ బాలుని బెదరించుటకు తన పిస్తోలును గురిపెట్టెను. ఆ బాలుని ధైర్య స్థయిర్యములను సంతసించి అతనిని లోనికి పోనిచ్చెను. కావున రఘువీరసింగు ఒక సంచినిండ ఉప్పు తీసికొని వచ్చెను. గురుఘాబాగు సత్యాగ్రహమున రఘువీరసింగుకు ౬ నెలలు శిక్ష వేయబడెను.

గాంధీ దివసము

౮౫౦౦౦ మంది పనులకు పోలేదు

గాంధీగారు నిర్బంధమగుటచేత ౫౨ వ తేదీని గాంధి దివసము పాటించిరి. దానివలన ౮౫౦౦౦ వేల [అనగా యెనుబదియైదు వేల] పని వాండ్రు పనులను చేయుటవలన బొంబాయిలో ౩౦ కి పైగా దూది మిల్లులు మూసివేయబడెను. ఈ పనివాండ్రలో ౨౦౦ మంది టెక్స్టైలు సెన్సానుు మిల్లులో పనిచేయుచున్న వారిని గూడ వచ్చి వారాలులో చేరవలయునని యీ మిల్లుమీద రాళ్లువిసిరిరి. ఇద్దరు పోలీసు ఉద్యోగులచ్చటికి వచ్చిరి గాని వారిమీదనుగూడ రాళ్లువేసిరి. తరువాత కొంతసేపటికి అల్లరివారు చెదరిపోయిరి. ౩౦౦౦ మంది కొటూము కంటె మిల్లుయెదుట అల్లరిచేసిరి గాని పోలీసువారా గుంపును చెదరగొట్టిరి.

బొంబాయి నాయకులకు శిక్షలు

బొంబాయి రాష్ట్రీయ కాంగ్రెసు సంఘము వారిలో పదిమందిని అరెస్టుచేసిరి. వారిలో వి. యస్ పటేలు [విఠలబాయి పటేలు అన్న కుమారుడు] గారును మదనమోహనమాలవీయాగారును నున్నారు వీరినందరిని మొన్న కాంగ్రెసు భవనమును పోలీసువారు ముట్టడించిన యప్పుడరెస్టుచేసిరి ఈ ౧౦ మందిని ౯వ తేదీని జార్జిక్యములను ప్రేరేపించు నేరముక్రింద చెరి ౬ నెలల కఠినశిక్ష విధించిరి నిందితులు విచారణలో నేమియు పాల్గొనలేదు.

పండిత మదనమోహనమాలవీయాగారు

పండిత మదనమోహన మాలవీయాగారు కాంగ్రెసు భవనమును మూడబోయిరి వారు భవనములో నుండగనే కాంగ్రెసు అధ్యక్షుడు పోలీసు ఇన్స్పెక్టరుయన్న గారికి టెలిఫోను చేసిరి. తక్షణము పోలీసువారు వచ్చిరి గాని వారంట్లు తీసుకొనిరావు కారణముచేత వారు తిరిగి వెళ్ళవలసివచ్చెను. తరువాత పండిత మదనమోహనమాలవీయాగారు భవనమునందే యుపన్యసించి యీ సత్యాగ్రహమును తుదివరకు సాగించవలయునని యచ్చటివారి నందరిని హెచ్చరించిరి. తరువాత ఎస్ ప్లనేడు పోలీసు స్టేషను దగ్గరకు పోయి యరెస్టుకొరకు హాజరగుటకు బయలుదేరిరి.

యస్. కే. ఫుపాలాగారు

సమరసమితి సభ్యుడు యస్. కే. ఫుపాలాగారు ౨వ తేదీని పోలీసు అరెస్టును హాజరయిరి.

వామనముఖదము గారికి ౨ సం॥ కఠినశిక్ష

పూర్వము యస్. పి. గా మండి కోటారుల పై దాడి సల్పుటకు పోయిన బాంబు కేసు వామనముఖదము గారికి ౨ సం॥ కఠినశిక్ష విధించిరి.

చెన్నపురి సత్యాగ్రహులలో పదుగురకు ఒక్కొక్క సంవత్సరము కఠినశిక్ష

చెన్నపురి "ఉదయమున" సత్యాగ్రహులు పదిమంది సామ్రాజ్యము శాసనోల్లంఘనమునకై అరెస్టు చేయబడి ౧౦-వ తేది జార్జిటౌను పోలీసు కోర్టులో రా॥ బ॥ వి. వి. శ్రీనాథరావు గారు మున్నాటిచే ఒక్కొక్క సంవత్సరము కఠినశిక్ష విధింపబడెను.

శ్రీమతి ఉన్నవ లక్ష్మీబాయమ్మ వింజమూరి అనంతాచారిగార్లకు శిక్ష

ఈ నెల నాడు సాయంకాలము ౬ గంటలకు ఒంగోలు మేజస్ట్రీటుగారు పైవారిద్దరి కేసులో తీర్పు చెప్పిరి. లక్ష్మీబాయమ్మగారికి ౬ నెలలు విడిశిక్షయును అనంతాచారిగారికి ౬ నెలల కఠినశిక్షయును విధింపబడెను.

శ్రీమతి లక్ష్మీబాయమ్మగారిని [ఏ] తరగతిలోను శ్రీయుత అనంతాచారిగారిని [బి] తరగతిలోను చేర్చిరి.

సైమన్ సభ నివేదిక

మొదటి సంపుటము ప్రకటింప బడినది కొన్ని విషయములు

— సైమను కమిషను నివేదిక [ప్రథమ భాగము] ప్రకటింప బడినది ప్రకటనా విధానమున మార్పు కలుగజేయుటకు కారణములను ఈ క్రింది విధముగ కమిషనువారు తెలుపుచున్నారు —

మేము దేశమునందలి పరిస్థితులను పూర్తిగ వివరించుచు ఒక నివేదికను ప్రథమమున ప్రకటించుచున్నాము. ఈ వివరణము న్యాయమయినదనియు సరియైనదనియు తలచువారందరు మా సూచనలను తప్పక అంగీకరింప గలరు. గొప్ప చిక్కులతో కూడిన ఈ సమస్యను పరిష్కరించుటకు పూర్వము భారత సమస్యయందలి ప్రధానాంగములను గుర్తెరుగుట అవసరము. కమిషను సభ్యులు అన్ని ముఖ్యవిషయములందును ఏకగ్రీవముగ అభిప్రాయముల నొసగి యున్నారు. ఎవ్వరుగాని భిన్నాభిప్రాయములను తెలుపుచు ప్రత్యేకముగ సూచనలను గాని నివేదికను గాని ప్రకటించలేదు.

సైమను కమిషనువారు తమ నివేదికను రెండు భాగములుగ ప్రకటించుచున్నారు సూచనలతో కూడిన రెండవ భాగము ఈ నెల ౨౪ తేదినాడు ప్రకటింపబడును. మొదటి అధ్యాయమున భారతదేశ సమస్య సంగ్రహముగ వివరింపబడినది. రెండవ అధ్యాయము ప్రస్తుత రాజ్యాంగ నిర్మాణమును వివరించుచున్నది. సంస్కరణము లే విధముగ పనిచేసినది మూడవ అధ్యాయమున వివరింపబడినది. నాల్గవ అధ్యాయము పరిపాలనా విధానములను గురించి వ్రాయబడినది. ఐదవ అధ్యాయము ఆర్థిక విషయములకై ప్రత్యేకింప బడినది. భారతదేశమునందలి విద్యావ్యాప్తిని గురించి కమిషనరులు కమిటీల అభిప్రాయములను ఆరవ అధ్యాయమున వ్రాసియున్నారు. ఏడవ అధ్యాయము భారతీయ ప్రజాభిప్రాయమును వివరించుచున్నది. ఈ భాగమున సమస్య వివరింపబడినదే గాని ఏపట్టున కూడ మీరు ఎట్టి అభిప్రాయము తెలిపియుండలేదు. అందుచే రెండవ భాగమునందలి సూచనలు ఏవిధముగ నుండునో ఊహించుటకు వీలులేకున్నది. రెండవ భాగమును గురించి కమిషనువారు ఇట్లు వ్రాయుచున్నారు.

"మేము ఎన్నియో సూచనలను పరిశీలించితిమి. భారతీయులలో ఒక ప్రధానకక్షవారు పార్లమెంటులో ౧౯౨౮ సంవత్సరమున ప్రకటింపబడిన అఖిలపక్ష మహాసభ ఉపసంఘమువారి నివేదికను పరిశీలించితిమి. ఈ నివేదికయే నెహ్రూ నివేదికయని దేశమున వ్యవహరింపబడుచున్నది. ఇంతేకాక రాష్ట్రీయ ప్రభుత్వములవారు రాష్ట్రీయ సంఘములవారు పలువురు అనధికారులు సాక్ష్యమునిచ్చి యున్నారు. కావున తమ అభిప్రాయములతోకూడ సూచనలను గావించి యున్నారు. అన్నిటిని పేర్కొనుటకు వీలులేదు.

సమకాలికాభిప్రాయము

ఇన్ని దినములనుండియు ననేక వాదోపవాదములకును ఆశానిరాశలకును ఆలవాలమయియుండిన సైమను సంఘ నివేదిక తెరమరుగునుండి వెలువడినది. సాధారణముగ నిట్టి నివేదికలు సంపూర్ణముగ నొక్కసారియే వెలువడుట యాచారమయియున్నది సంఘము వారి నివేదిక కొంత యిప్పుడును మరికొంత యొక పక్షము దినముల యనంతరమును వెలువడునదియయి! తన యపూర్వభావము సుస్థిరము చేయుచున్నది. ఇట్లు లాచారమునకు వ్యతిరేకముగ వెలువడుటకు కారణములనుగూడ సంఘమువా రుగ్గడించిరి. ప్రథమ సంపుటమున భారతవిషయ ప్రదర్శనము మాత్రముండుటచేత సూచనలు గలిగిన ద్వితీయ సంపుటము ప్రకటితమగునంతవరకు పాఠక మహాశయులీభాగమును గలవిషయములను సవిమర్శనముగ బరిశీలించి రెండవభాగమునందుండు సూచనల యోగ్యతను చక్కగ నారయజాలరనది యూహ. గ్రంథరచనావిధాన కౌశలమిూ 409 పుటలయందును చక్కగ గానరానిచ్చుటయే కాక ద్వితీయ సంపుటమున దాము చేయనున్న సూచనలజాడలుగూడ నిందు గోపనీయములు గాకుండ సైమనుసంఘము వారిని విశ్వసింపవలయును. ఈ భాగమునందు భారతీయ పాఠక మహాశయులకు నూతనములగు విషయములు లేవనుట ధ్రువము. ఇట్టి పరిస్థితులలో నీ నివేదికను గూర్చి వ్యాఖ్యానము చేయుటెంచుట యకాలమని యందరు నంగీకరింపవలసియుండును. విషయప్రదర్శనా విధానమును బట్టి సూచనలెట్టు లుండునని భావించుట యొట్టి రాజ్యతంత్రవేత్తల కయిన సాహసమాత్రమే యగునుగాని విచారణము కానేరదు, అన మానములు బలిపించగల్గుట కేవల కాలయాపనమనుట సత్యము.

కాని విషయములను బట్టియు నీ ప్రథమభాగమున ప్రకటిత మగు పంక్తుల దృక్పథమును బట్టియు కొంత కొంత యూహింపకుండ నుండలేకుంట చాల కష్టమని మే మెరుంగుదుము. కమాండరు కెన్వర్డీ గారి వివేక చాల యమూల్యమయినదే గాని భారత దేశమున దానిని పనికి వారందరని భావించుచు రౌండు టేబిల్ సమావేశమును మరి కొంచెము వేగముగ నాహ్వానించిన బాగుగ నుండునని తెల్పిరి. అనేక బ్రిటిషు పత్రికలు నివేదికయందలి సుగుణముల నుగ్గడించి భారత వర్గమునకింతవేగము సంపూర్ణ స్వరాజ్యప్రాప్తి రాజాలదను నభిప్రాయమును వ్యక్తము చేయుచున్నవి. సి. యఫ్. ఆండ్రూసు గారు నివేదికయందలి గత పది సంవత్సరములలో జరిగిన విషయములను గూర్చి వ్రాసిన భాగము సరియైనది, గాదని యభిప్రాయ పడుచున్నారు. కలకత్తా స్టేట్సుమను పత్రిక నివేదిక మొదటి భాగమువలన నంతయు పరిశోధించిరి. సర్వాధి వివేక ప్రతిపత్తి సాధింపజాలమని యనుచున్నది. సర్ చమన్ లాల్ సెతల్వాడు గారీ భాగమునందు గానవచ్చుచున్న ధోరణిని బాగుగ జూచి సైమను సంఘమువారి సూచనలు భారతీయాశలకు సంతృప్తి నీయజాలవని యభిప్రాయ పడుచున్నారు. భారత ప్రభుత్వ ప్రతిపక్షులు సాధారణముగ శాంతి పొందుచు విధానమునే యవలంభించి సంఘమువారు నివేదికను తయారు చేసిరి, గాన దేశీయు లడిగిన దానికిని వీరు సూచింపబోవు దానికిని చాల దూరముండునని భయపడుచున్నారు. మౌలానా షౌకతలీ గారీ నివేదిక యందు మహమ్మదీయుల యెడ చాలా సానుభూతిని చూపిరని యానందించుచున్నారు. ఇట్లు వీరందరును పరమతమున్న భయములను ఆలను ఎంతవరకు సిద్ధపడునో 24 తేదీని బయలు వెడలు రెండవ సంపుటము నిశ్చయించును. కాని యీ సూచనలన్నియు సభ్యులకు నేడుగరి యేకాభిప్రాయమందిన వనుటయు నివేదిక యందొక్క విరోధాభిప్రాయ ప్రకటనముగూడ లేకుండుటయు వ్రాయతగిన విశేషములే యగును, వీని నన్నిటిని గూర్చి ముందు పత్రికలో విమర్శింపవలసినంత యున్నది గాన నిప్పటికింతతో విరమింతుము,

["సమదర్శిని"]

జాతీయ భావము

జన బాహుళ్యము జాతి వైషమ్యములో నగు లోపములు గలుగుటచేత భారత జాతీయోద్యమమును నిరసించుట చాల పొరపాటు. ఆందోళనమును జరిపించు చున్నవారల్ప సంఖ్యాకులే యైనను జాతీయ గౌరవమునకును, జాతీయోద్యమ వికాసమునకును దోహద మొనర్చు నీ యుద్యమము నుపేక్షించుటతగదు.

(సైమన్ నివేదిక)

సైమను రిపోర్టు ఆంధ్రరాష్ట్రము

నిన్నటిదినము వెలువడిన సైమను రిపోర్టు మొదటి సంపుటములో ఆంధ్రరాష్ట్రము గూర్చి ఈ క్రిందివాక్యములు గనుపించును. "మద్రాసు రాజధానియందు వివిధ భాషా ప్రాముఖ్యముగల భాగములు పెక్కులు గలవు ప్రధానభాషలు అరవము, తెలుగు, అరవము ౧౮,౦౦౦ ౦౦౦ ల మందిచేతను, తెలుగు ౧౮,౦౦౦,౦౦౦ మందిచేతను, మాటలాడబడుచున్నవి. మలయాళమును 3,000,000 ప్రజలు పెరుమాళ్ళు నొప్పిన సంస్థానములలోను, బ్రిటీషు జిల్లాయగు మలబారులోను మాటలాడుచున్నారు, కన్నడభాష మైసూరు పరిసర్తమందును, బొంబాయిరాష్ట్రపు పరిసర్తమందును వాడబడుచున్నది. రాష్ట్రమున కుత్తరమునందు ఉత్కళభాషను వాడెడు భాగములు చాల గలవు. ఈ భాషాభేదములకు ఇటీవలి కాలములో మిగుల రాజకీయ ప్రాముఖ్యము గలిగెను. ప్రత్యేకతపై గల మక్కువ దీనికి కారణమయ్యెను. ఆంధ్రదేశ తెలుగురాష్ట్రమును యేర్పరుపవలెనను కోర్కె, పదునేడు సంవత్సరముల క్రిందట తెలుగు మాటలాడెడి జిల్లాలవారి సమావేశమునందు మొదట ప్రతిపాదింపబడెను. పిమ్మట పెక్కు సంవత్సరములవరకు ఈ విషయమై ఆందోళనము జరుగుచునే యుండెను ఇప్పుడది రాజకీయ సమస్య యయినది. మద్రాసు శాసనసభలో రెండు పర్యాయము లీవిషయమై చర్చ జరిగెను ప్రత్యేకాంధ్రరాష్ట్ర నిర్మాణ సూచన శాసనసభ్యుల యధిక సంఖ్యాకులచే బలపరచబడెను

పై వాక్యములబట్టి, ప్రత్యేకాంధ్రరాష్ట్ర నిర్మాణము విషయముగాని భాషా ప్రయుక్త విభాగము గూర్చిగాని, రెండవ సంపుటములో నెట్టి నిర్ణయమును, గావింపబడునో చూడవలెను."

"ఆంధ్ర"

సమస్తనేత్రవ్యాధులను సంతృప్తికరముగ గుదుర్చు

"లోటసుహని"

LOTUS HONEY

యునానీయౌషధము ప్రకృతిరూపమైనది. ఇది తామరపుష్పములనుండి గ్రహింపబడిన తేనె. శస్త్రవైద్య మవసరములేకయే కండ్లపొరలను కోయును చమత్కారముగా నిర్మలము నత్యంత సులభముగ దీనినుపయోగించవచ్చును. దృష్టిదోషములేని కన్నుల నుపయోగించిన రాబోవు వ్యాధులనుండి రక్షించును నేత్రవాయువులు, దృష్టిలోపము, రేచీకటులు, కంటిముయుటు, కంటిపువ్వులు, కంటికూతలు, దృష్టిమాంద్యము, కంటిపుసులు, శ్వేతకాములు, కృష్ణకాములు, హరిద్రాకాములు, సజాసిరకారుట, నొప్పి, కాంతిహీనములగుట మొదలగు జాడ్యములకన్నిటికి మహౌషధము.

ఇంగ్లీషు ఔషధ విక్రయశాలలన్నిటిలో లభించును. నైజామురాష్ట్రవాస్తవ్యుల సౌకర్యమునకై క్రిందివారల నేర్పరచియున్నాము.

జె. ఫౌస్టు అండుకంపిని సికింద్రాబాదు

J. Faust & Co., Secunderabad

లెస్లిగే అండుకంపిని హైదరాబాదు.

Leslie Gay & Co., Hyderaba

కావలెను.

తెనుగు చక్కగా కంపోజు చేయగల కంపాజిటర్లు కావలయును. వెంటనే వివరములకై ఈ క్రింది విలాసమునకు వ్రాయుడు.

గోలకొండ ముద్రాక్షరశాల.
త్రూపు బజారు,
హైద్రాబాదు దక్కన్
హైద్రాబాదు దక్కన్.

మీకు సౌఖ్యము కావలెనా?

ఈ ప్రపంచములో ప్రతి మానవుడును సంతోషముగ నుండవలెనని కోరుకొనుచుండును నిజముగా సౌఖ్యమును పొందవలెనంటే మనము ఆరోగ్యముగా నుండవలెను అట్టి ఆరోగ్యమునకై

ఆతంక నిగ్రహ మాత్రలు

వాడుడు వేనవేలు ప్రజలు కూడ సౌఖ్యము ననుభవించుచున్నారు. ఒక సారి వాడిచూచినగాని మీకు బోధపడదు. 32 మాత్రలుగల డబ్బి ౧ కి ౧-౦-౦ వివరములకు ఉచితముగా పంపబడు మా పుస్తకమును ౧౯౦౦ చూడుడు

కలయువారు:—
ఆతంక నిగ్రహ ఫార్మసీ
౨౩ బ్రాడ్వే మద్రాసు,
ఏజంటు:—N. పద్మనాభం,
మొయిజాజాహీ కొత్వాలి.

వైష్ణవులకు ముఖ్య పారాయణ గ్రంథము

కృష్ణానందలహరి సంస్కృతశ్లోకముతో శ్రీ శ్రీ శ్రీ వాసుదేవానందసరస్వతీ స్వాములుంగారు రచించియున్నారు

ఇది ప్రాచీన గ్రంథము

ఈ శ్లోకములను మేము అచ్చువేయించియున్నారము. వీనికి తెనుగు పద్యముల తర్జుమాను గూడ చేయించి యున్నాము. సుప్రసిద్ధ పండితులను ఉభయ భాషా నిపుణులను సగుబ్రహ్మశ్రీ వి. సూర్యనారాయణ శాస్త్రులవారు ఈ పద్యములను రచించినారు శ్లోకములను పద్యములను నొకచోచేర్చి ముద్రించినాము.

కొలది ప్రతులు మాత్రమే

వెల. ౦-౨-౬.

కలయువారు వెంటనే ౦-౩-౬ టపాటికట్లు (స్టాంపులు) పంపిన వారికే గ్రంథమును బుక్కుపోస్టుద్వారా పంపుదుము.

గోలకొండ పత్రికా కార్యాలయము
త్రూపుబజారు దక్షిణ హైద్రాబాద

ఆంధ్ర బుక్కు డిపో

గృహలక్ష్మి సచిత్రమాసపత్రిక సం॥ చం॥	4-12-0
సమదర్శిని అర్థవారపత్రిక సం॥ చందా	6-15-0
కృష్ణా పత్రిక సం॥ చందా	4-12-0
పశువైద్య వస్తుగుణ దీపిక.	2-8-0
హిందూలా, ధర్మశాస్త్రము	7-8-0
నిత్యానుసంధానము టీకాతాత్పర్యము.	6-2-0
మేలవర బాలభారతీసమాజ సావిత్రి	1-0-0
ఆత్మకథ మహాత్మా గాంధీగారిజీవితము	1-4-0
ఆంధ్ర వాఙ్మయసూచిక, ముద్రిత ముద్రిత గ్రంథముల పట్టిక	3-12-0

ఇంకను ఇంగ్లీషు, ఉర్దు, మున్నగు పుస్తకములను, సమస్త గ్రంథములను దొరుకును పుస్తకములను వి. పి. గా పంపగోరువారు సగము సొమ్ము ముందుగ మనియార్డరు ద్వారా పంపవలయును పుస్తకములకు వ్రాయువారు జవాబు కార్డు వ్రాయవలయును.

నా. గౌరీశంకరవర్మ అండు కో
650 రసిడెన్సి, పెద్దగడియారం చౌరస్తా దగ్గర
హైదరాబాదు (దక్కన్)

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా

లిమిటెడు

హెడ్ ఆఫీసు:—బొంబాయి

ఇండియా యందలి ప్రతి ముఖ్యపట్టణములలో శాఖలుగలవు.

స్థానిక శాఖలు:—హైద్రాబాద, సికింద్రాబాద

కరెంటు డిపాజిట్సు:—లెక్కలు కల్దారు, రూపాయలలోను హాలీ రొక్కముల యందును వ్రాయబడి యున్నవి. చెల్లుబడి మరియు మిత్తియివ్వబడును. ఎవరైనను రెండు నామెములయందును లెక్కలుంచుకొనవచ్చును. సేవింగు బ్యాంకు డిపాజిట్సు:—

లెక్కలు కల్దారు, రూపాయలయందును హాలీ రొక్కముల యందును ఉంచును వడ్డీ నూటికి సంవత్సరమునకు 3½ రూప్యములివ్వబడును. చెల్లుబడి మొత్తమునకు సం॥ నకు నూటికి 4 రూ. వడ్డీ ఎవరైనా రెండు నామెముల యందును లెక్కలుంచుకొనవచ్చును.

ఫిక్సెడ్ పార్థు డిపాజిట్స్.—

నిలువ బెట్టబోవు మొత్తములు ఎల్లప్పటికైనను లేక కొంతకాలమునకైనను నుంచునట్టివైనను ఉంచుకొనబడును. ఇవి రెండు విధముల నాణెముల యందుండవచ్చును. వీని వడ్డీ బాపతులు కంపెనికి వ్రాసి తెలుసుకొనవచ్చును

లోన్సు, ఓవర్ డ్రాఫ్ట్సు, క్యాష్ క్రెడిట్లు:—

తగిన జమానతు మీద అందరికి తగిన వడ్డీ ప్రకారమివ్వబడును.

స్టర్లింగ్ డ్రాఫ్ట్సు టెలిగ్రాఫిక్ ట్రాన్స్ఫర్సు:

నేరుగా హైద్రాబాద నుండి యివ్వ చేయబడును.

బంగారు కడ్డీలు: 10 తులముల లేక 5 తులముల బరువు కలవియు చక్రవర్తిగారిముంటు నాణ్యముగలవి అమ్మబడును.

సేఫ్ డిపాజిట్: ముద్రవేసిన పంపిన పైకమును జమానతులును జాగ్రత్తగానుంచుట కొరకు ఒప్పుకొనబడును. వాని మీద వడ్డీ రాబట్టబడును.

ప్రతి విధమైన బ్యాంకు కార్యము జరుపబడును.

కాలేరు క్రిష్టయ్య అండు బ్రదర్సు

శ్రీ క్రిష్ణా సోపు ఫ్యాక్టరీ
సికింద్రాబాదు

సబ్బులు. స్వదేశీ సబ్బులు!! సబ్బులు.

నిజాము రాష్ట్రమందు తయారగు సబ్బులు. స్వదేశ పరిశ్రమలను ప్రోత్సాహ పరచుడు. శాణ్యమందు, చవుకయందు, మురికి పోవుటయందు, విదేశ సబ్బులను మించినవి.

శ్రీరామ సోపు, లక్ష్మి, సన్ బ్రయటు, మూన్ లయిటు, దక్కను కౌపిడి, బాదు సబ్బులు ముఖ్య మయినవి

కాలేరు క్రిష్టయ్య అండ్ బ్రదరు. అని రకముల నిప్పు పెట్టెలు. సిగరెట్లు, పిప్పరమెంట్లు, బిస్కట్లు, తేయాకు, లక్క, క్రేప్, దారము, పటాకులు, మొదలగు సామానులు దొరకును.

Caler Kristayya & Sons

కొత్త విత్తనములు

పలు విధములైన కూరగాయల పుష్ప విత్తనము అమ్మబడును. మరియు తోటల గురించి సలహా నివ్వబడను. ధరల పట్టిక ఉచితముగా పంపబడును.

ఎం. ఆర్. సిద్ధరామయ్య ఎఫ్. ఆర్. ఎచ్. ఎస్. (లండన్) తోట వ్యవసాయ నిపుణుడు.
ది. పాయొనీరు హార్టికల్చరల్, ఇన్స్టిట్యూట్
౧౫ రసిడెన్సి పెద్దబోలీసు స్టేషన్

విలేఖకులు కావలెను.

ప్రతితాలూకా నుండియు మా పత్రికకు వార్తలు పంపుటకై విలేఖకులు కావలయును. అభిలాష కలవారు మాకు తమ విలాసము తెలుపగలరు.

సంపాదకుడు
గోలకొండ పత్రిక

రాత్రింబగలు మోటారు ట్యాక్సీలు లభించును. కరీం మోటారు ట్యాక్సీ టె. నం. ౧౧౫ నాంపల్లి హైద్రాబాద్ స్టేషన్

బ్రాహ్మణ సుదర్శన హోటలు

(Sudershan Hotel)

అఫ్జల్ గంజు హైద్రాబాద

విశాలమైన గదులు, పరిశుభ్రమైన రుచికరమగు భోజనము, నగరమునకు మధ్యన, ఆఫీసులు, కొర్ట్ల భవనములు, పాఠశాలలు, మార్కెటులు, బజారులు మొదలగునవి అందుబాటులో గలవు. ఒకసారి దయచేసిన అన్నియు విశదమగు గలవు. ధరలు అతిచౌక, వెంటనే వివరములు కనుగొనుడు.

మేనేజరు

జెనిథ్ ద్రాక్షాసవ

ఈ ద్రాక్షాసవము ఆయుర్వేద శాస్త్ర ప్రకారము గా తయారు చేయబడినది. క్షయరోగము, ఉబ్బసము, దగ్గు, రొమ్ముకొప్పి, జలుబు, అజీర్ణము, మలబద్ధకము, వాంతులు, కంటి రోగములు, మొదలగు రోగములకిది దివ్యౌషధము. చిన్న పిల్లల దగ్గు వ్యాధులకు యిది అమోఘము. సులభమైనవిరోచనములగును. అజీర్ణము పోగొట్టి నోటికి మంచి రుచి కలిగించును. ఉపయోగించు విధము:

పెద్దవారలకు ౪ నుండి ౮ చంచాల వరకు
చిన్నవారికు ౨ ,, ౪ ,,

భోజనానంతరము నీటిలో కలిపిదినమునకు రెండు లేక మూడు సారు ఉపయోగించవలయును.

౧౪ పౌండు వెల

రు. ౧-౧౨-౦ (కల్దారు)
౧ ,, ,, ౧-౮-౦ ,,
౪ ,, ,, ౦-౧౨-౦ ,,

ప్యాకింగు వి. పి. ఖర్చులు వేరు.

ద్రాక్షాసవ

ది జెనిథ్ కెమికల్ వర్క్స్,
ప్రిన్సెస్ స్ట్రీటు, బొంబాయి నెం. ౯

Zenith Drakshusau

ఏజెంటు:— హరివంత్ మస్లేకర్, రెసిడెన్సి రోడు, హైద్రాబాద దక్కన్.

ఈ సిగరెట్లు
అన్నిచోట్లనూ
దొరకును.
అత్యుత్తమమైనవి
శీతల, మధురమైనవి.

హనీడ్యూసిగరెట్లు

మూండు
అణాలు

HONEYDEW
TRADE MARK
CIGARETTES
NONE GENUINE UNLESS SIGNED

ఇంక కొంచెము దినములు మాత్రమే

అసలు ధర ౧౦ అణాలు ఇప్పుడు ౮ అణాలు మాత్రమే!

☞ సంఘోద్ధరణము

గ్రంథకర్త—శ్రీసురవరము ప్రతాపరెడ్డిగారు బి. ఏ. బి. ఎల్.

౧౦౦ పుటలు

వలయువారు వెంటనే ౫ అణాల టిక్కెట్లు (స్టాంపులు) పంపిన బుక్కు పోస్టుగా గ్రంథము పంపబడును. లేక వీ. పీ. గా గోరిన పంపబడును.

దొరకు స్థలము:—
గోలకొండ పత్రికా కార్యాలయము
తూర్పు బజారు దక్షిణ హైద్రాబాదు దక్కన్.

అవసరమున్నది

ఒక అనుభవజ్ఞుడైన తెలుగు ఇంగ్లీషు భాషలలో ప్రాథమికవిద్య [ఫుల్ టైం] బోధింపగల ఉపాధ్యాయుని అవసరమున్నది. ఉర్దూ భాషకూడ వచ్చినవారికి ప్రాముఖ్యతఇవ్వబడును, వేతన నిర్ణయము సమక్షమున జరుపబడును,

C/o మేనేజరు
గోలకొండ పత్రికాలయము
తూర్పుబజారు, దక్షిణహైద్రాబాదు

డోంగ్రేగారి బాలామృతము

ఉపయోగించుట వలన
బలహీనతను
పోగొట్టును
బిడ్డలకు బలమునిచ్చి
సౌఖ్యము కలిగించును
ఒక బుడ్డి వెల ౧ రూపాయి
పోస్టు ఖర్చులు ౫ అణాలు
ఎల్ల చోటులందును దొరకును
K. T, DONGRE & Co,
GIRIGAUM, BOMBAY

అమృతాంజనము

AMRUTANJAN
Best Indian Pain Balm
Amrutanjan
BOMBAY, MADRAS

తలనొప్పులు, పార్శ్వపు నొప్పులు, పడిశము, కీళ్ళవాతము, జెబ్బలు, తీపులు, వాపులులను
గోలకొండకు ఏజెంటు
అమృతాంజనము డిపో
మద్రాసు బొంబాయి

గోలకొండ పత్రిక
తూర్పు బజారు హైద్రాబాదు దక్కన్.
సంవత్సరము చందా రు. ౭—౦—౦
అర్ధ ,, ,, ౩—౧౨—౦
విడి పత్రిక ౦—౧—౪

Printed and Published by G. Ramakrishna Reddy at Golkonda Power Press, Hyderabad, Dn. Editor K. Balakrishna Reddy.